APTEL/2009/29308

స్నేహిత
# ఎక్స్‌ప్రెస్
నిజం దాగదు.. వార్త ఆగదు
తెలుగు దినపత్రిక

బుధవారం 12-02- 2025

సంపుటి : 16 | సంచిక : 95 | ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్ | పేజీలు : 4 | వెల : రూ. 4

epaper.expresstelugudaily.com

## రైతుల కోసం ఎంతటి పోరాటాలైనా సిద్ధం: తన్నీరుహరీశ్‌రావు

**సిద్దిపేట, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రైతుల కోసం ఎంతటి పోరాటాలు చేయటానికైనా సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని హరీష్‌రావు ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతుల కోసం తాము నిరంతర పోరాటం కొనసాగిస్తామని, రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం సలేంద్రి గ్రామంలో రంగనాయక సాగర్ కాలువను పరిశీలించారు. కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి సంతోషించారు. రైతులకు సాగునీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలువ పక్కన ఆగి సెల్ఫీ దిగారు. అనంతరం స్థానిక రైతులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెట్టుపల్లి గ్రామంలోని పొద్దుతిరుగుడు (సన్‌ఫ్లవర్) తోటలను సందర్శించి, అక్కడి రైతులతో ముఖాముఖిలో చర్చించారు. రైతులు మార్కెటింగ్ సమస్యలను, పంటకు సరైన ధరలేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, తక్షణమే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. సన్‌ఫ్లవర్ పంటకు తగిన మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హరీష్‌రావు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర అందించాలని అన్నారు. రైతుల అవగాహన కోసం పంట వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచి, మార్కెట్ పరిస్థితుల గురించి ముందస్తు సమాచారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగునీరు అందించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడం వల్లే ఇప్పుడు పంట పొలాలకు గోదావరి జలాలు అందుతున్నాయని చెప్పారు.



### మాదిగలకు, మాదిగ ఉపకులాలకు మంచి చేయడమే

# ప్రభుత్వం లక్ష్యం

## రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా ఎస్సీ వర్గీకరణ

అసెంబ్లీలో చర్చించి, కేబినెట్ సబ్‌కమిటీ, న్యాయ కమిషన్ వేసి నిర్ణయం తీసుకున్నాం

నివేదికలను వేగంగా రూపొందించి.. వాటిపై కేబినెట్‌లో చర్చించాకే అసెంబ్లీలో ప్రవేశపెట్టాం

ఎలాంటి న్యాయ పరమైన చిక్కులు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నాం

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మాదిగలకు, మాదిగ ఉపకులాలకు మంచి చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అదే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని అన్నారు. జూబ్లీ హిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ భేటీ అయ్యారు. షెడ్యూల్డు కులాల వర్గీక రణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫారసులపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రే వంత్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో చర్చించి, కేబినెట్ సబ్‌కమిటీ, న్యాయ కమిషన్ వేసి నిర్ణయం తీసుకున్నామని వివ రించారు. నివేదికలను వేగంగా రూపొం దించి.. వాటిపై కేబినెట్‌లో చర్చించాకే అసెంబ్లీలో ప్రవేశపెట్టామని తెలిపారు. ఎలాంటి న్యా య పరమైన చిక్కులు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామని సీఎం స్పష్టం చేశారు. సమస్యలు, అభ్యంతరాలను కేబినెట్ సబ్ కమిటీతోపాటు కమిషన్ దృష్టికి తీసుకె ళ్లాలని మంద కృష్ణకు సూచించారు. ఈ స మావేశానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే.కేశవ రావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాదిగ ఉపకులాల ప్రతినిధులు హాజరయ్యారు.

**ఏ, బీ, సీ, డీలుగానే వర్గీకరించండి..**

ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మిగతా 2లో..

## కులగణనలో పాల్గొని వారు బీసీలపై ప్రేమనా?

- ముందు కులగణనలో పాల్గొనండి
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు పత్రాలను పంపిన మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** బీసీలపై ప్రేమ కురిపిస్తున్న బీఆర్ఎస్ నేతలు, మాజీ ముఖ్యమంత్రి, మంత్రులు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ముందుగా కులగణనలో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా కులగణన దరఖాస్తులను వారికి పంపారు. ఈ సందర్భంగా మంగళవారం కరీంనగర్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ముందు మీరు కులగణనలో పాల్గొని.. అప్పుడు మాట్లాడాలన్నారు. బలహీన వర్గాలకు న్యాయం జరగడం ఇష్టం లేదా అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆరెస్‌కు బీసీల పట్ల చిత్తశు ద్ధి ఉందా.. చేతగకపోతే నోరు మూసుకుని కూర్చోవాలన్నారు. కులగణనపై బీజేపీ కుట్ర చేస్తోందని.. సూచనలు, సలహాలు ఇస్తే తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మైనార్టీలను ఇప్పుడు కొత్తగా బీసీల్లో చేర్చలేదని.. మైనార్టీలు ఎప్పటి నుంచో బీసీల్లో ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు దమ్ముంటే కేంద్రంతో దేశ వ్యాప్తంగా కుల సర్వే చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే.. బీసీ సమాజం బాధపడిందని అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట కవిత లిక్కర్ నినాదం అయి పోయిందని, ఇప్పుడు బీసీ నినాదం ఎత్తుకున్నారని అన్నారు. కవితకు అప్పుడప్పుడు జాగృతి గుర్తుకు వస్తుందని, ఏమీ లేకపోతే బతుకమ్మ నినాదం ఎత్తుకుంటారని, ఆమె ఒక ఆడబిడ్డ.. ఆమెను విమర్శించాలని తమకు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

### ఐటిలో గ్లోబల్ హబ్‌గా

# హైదరాబాద్

### ఐటి రంగంలో ఊపందుకున్న ఉద్యోగాలు

### 32వ హైసియా సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రాష్ట్రంలో మౌలిక సదుపాయాలకు లోటు లేదని, గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్ నగరాన్ని తీర్చుదిద్దుతామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఐటీ రంగంలో ఉద్యోగ నియామకాలు హైదరాబాద్‌లో ఊపందుకుం టున్నా యన్నారు. హెచ్ఐసీసీలో 32వ హైసి యా హైదరాబాద్ మిగతా 2లో..



### 16 నుంచి 19 వరకు

## పెద్దగట్టు జాతర

### 65వ జాతీయ రహదారిలో వెళ్లే వాహనాల దారి మళ్లింపు

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం పెద్దగట్టు జాతర ఈనెల 16 నుంచి 19 వరకు జరగనుంది. యాదవుల కులదైవం పెద్దగట్టు లింగమంతుల స్వామి ఇక్కడ పూజలందుకోనున్నాడు. జాతరకు మిగతా 2లో..

# రోడ్డుప్రమాదంలో 8మంది మృతి

### హైదరాబాద్ నుంచి కుంభమేళాకు వెళ్లి వస్తున్న మినీ బస్సును ఢీకొట్టిన సిమెంట్ ట్రక్కు

### ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాకు వెళ్లిన కొందరు తెలుగు యాత్రికులు తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య 8కి చేరింది. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని.. గాయపడిన వ్యక్తి కుటుంబానికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టింది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పుర్‌లో జరిగిన ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతులను హైదరాబాద్‌లోని నాచారం వాసులుగా గుర్తించారు. జబల్‌పూర్‌లోని సిహోరా సమీపంలో మంగళవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సిమెంట్ లోడ్‌తో వెళ్తోన్న లారీ హైవే పైకి రాంగ్ రూట్‌లో రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మినీ బస్సులో చిక్కుకున్న మరికొందరు యాత్రికులను స్థానికులు కాపాడి బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని మిగతా 2లో..

### మాఘపౌర్ణమితో కుంభమేళాలో

# ట్రాఫిక్ ఆంక్షలు

నో వెహికిల్జోన్‌గా ప్రకటన..కఠిన నిబంధనలు అమలు

రద్దీని దృష్టిలో పెట్టుకుని భక్తుల రాకపై సిఎం సమీక్ష


2లో


2లో

## వేసవికి ముందే భానుడి భగభగలు

పలు ప్రాంతాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు





## ఐటిలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

(మొదటిపేజీ తరువాయి)
స్టాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన కంపెనీలకు బెస్ట్ స్కిల్స్ అందిస్తున్నామని చెప్పారు. ఐటీలో మరిన్ని ఉద్యోగాలు సృష్టిస్తామని వెల్లడించారు. ఏఐ, మిషన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలెటిక్స్, సైబర్ సెక్యూరిటీ ప్రపంచాన్ని ఏలబోతున్నా యని, వీటిని ఇప్పటికే అందిపుచ్చుకుంటున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో సాంకేతికత వినియోగంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరం అంతర్జాతీయ పారిశ్రామిక, ఐటీ హబ్‌గా ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరికి సాంకేతికత చేరాలని తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సైన్యం, అంతరిక్షంలో సాంకేతికత వినియోగం పెరగడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్థిక, ఐటీ, ఏఐ రంగాల్లో రాణిస్తున్నామన్న శ్రీధర్ బాబు, దేశ ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ వాటా గణనీయంగా పెరుగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో ఈ వాటా మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

## 16 నుంచి 19 వరకు పెద్దగట్టు జాతర

(మొదటిపేజీ తరువాయి)
రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. జాతర ఏర్పాట్ల కోసం ఇటీవల రూ.5 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటుగా.. ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు వస్తుంటారు. ఈ ఏడాది 10-15 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకుంటారని అంచనా. జాతర నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ హైవేపై ప్రయాణించేవారికి ట్రాఫిక్ అలర్ట్ జారీ చేశారు. 65వ జాతీయ రహదారిపై వాహనాల దారి మళ్లింపు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈనెల 16న తెల్లవారుజాము నుంచి దారి మళ్లింపు, ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని చెప్పారు. వాహనదారులు సహకరించాలని కోరారు.

## పాతబస్తీలో మెట్రో విస్తరణ ఆపాలి

(మొదటిపేజీ తరువాయి)
పిటిషన్‌లో పేర్కొంది. తెలంగాణ హెరిటేజ్ యాక్ట్-2017 ప్రకారం చారిత్రక కట్టడాలను పరిరక్షించాల్సి ఉందని.. పాతబస్తీలో మెట్రోమార్గం సమీపాన చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, పురాణాహవేలీ, మొఘల్‌పుర సమాధుల వంటి చారిత్రక కట్టడాలు ఉన్నాయని వివరించింది. మెట్రోరైలు నిర్మాణం వల్ల ఆ కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొంది. మెట్రో డిజైన్‌ను హైకోర్టు లేదా నిపుణుల బృందం ఆమోదించిన తర్వాత ముందుకు వెళ్లాలని కోరింది. అప్పటి వరకు మెట్రో నిర్మాణ పనులు నిలిపివేయాలని హైకోర్టుకు ఏపీడబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు 17వ తేదీకి వాయిదా వేసింది.

## రోడ్డుప్రమాదంలో 8మంది మృతి

(మొదటిపేజీ తరువాయి)



సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. క్షతగాత్రులను సిహోరా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి గురైన వాహనం నంబరును గుర్తించారు. మినీ బస్సు రిజిస్ట్రేషన్ ఆధారంగా ప్రమాదానికి గురైన వారు ఏపీ వాసులు అయి ఉంటారని తొలుత పోలీసులు భావించారు. తర్వాత మృతదేహాల వద్ద దొరికిన ఆధారాలతో మృతులను నాచారం వాసులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

### మాదిగలకు, మాదిగ ఉపకులాలకు మంచి చేయడమే

## ప్రభుత్వం లక్ష్యం


(మొదటిపేజీ తరువాయి)
కమిట్మెంట్‌ను మందకృష్ణ మాదిగ అభినందించారు. వర్గీకరణ ప్రక్రియను చేపట్టిన ప్రభుత్వానికి, సీఎంకు ఒక సోదరుడిగా అండగా ఉంటానన్నారు. ఉపకులాల వర్గీకరణలో పలు సమస్యలను ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. అనంతరం మంద కృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడారు. ఎస్సీలను 1,2,3 గ్రూపులుగా కాకుండా ఏ,బీ,సీ,డీలుగా వర్గీకరించాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. మొదటి నుంచి తమ పోరాటం ఏ,బీ,సీ,డీ వర్గీకరణ డిమాండ్‌తోనే కొనసాగుతున్నదని.. ఉమ్మడి రాష్ట్రంలోనూ అలాగే అమలు చేశారని గుర్తుచేశారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో రిజర్వేషన్ల శాతం, గ్రూప్ 1,2,3లో ఉన్న కులాల విషయంలో కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని, వాటిని సీఎం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. వాటిని పరిష్కరించాలని కోరారు. అలాగే.. ఎస్సీలలో జనాభా పరంగా మూడో అతిపెద్ద కులంగా ఉన్న నేతకాని వర్గాన్ని, హొలియ దాసరి, మహార్ మరికొన్ని దళిత కులాలను కలిపి ప్రత్యేక గ్రూపుగా ఏర్పాటు చేయాలని సూచించారు. తమ అభ్యంతరాలను సీఎంకు లిఖిత పూర్వకంగా ఇచ్చినట్లు చెప్పారు. ఎస్సీ వర్గీకరణ జరుగుతున్న క్రమంలోనే ఎస్సీల రిజర్వేషన్లను 15 శాతం నుంచి 18 శాతానికి పెంచుతామని చేవెళ్ల డిక్లరేషన్‌ను కూడా అమలు చేయాలని కోరారు.



# అంతర్జాతీయ ప్రభావంతో తీవ్ర ఒడిదుడుకులు

### భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబయి, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోమారు నేలచూపులు చూడడంతో భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో వరుసగా ఐదో రోజూ సూచీలు భారీ నష్టాలు ఎదుర్కొన్నాయి. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం టారిఫ్ విధిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనడం, ఈ విషయంలో ఎలాంటి మినహాయింపులూ ఉండవన్న ప్రకటనలు వాణిజ్య యుద్ధ భయాలను తీవ్రతరం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్‌లో సైతం అమ్మకాలు వెల్లువెత్తాయి. ఓ దశలో సెన్సెక్స్ 1200 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 23వేల దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 77,384.98 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత నష్టాల్లోకి వెళ్లింది. ఉదయం ఓ మోస్తరు నష్టాల్లో ట్రేడయిన సెన్సెక్స్.. మధ్యాహ్నం తర్వాత భారీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 76,030.59 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1018.20 పాయింట్ల నష్టంతో 76,293.60 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 22,986.65 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 309.80 పాయింట్ల నష్టంతో 23,071.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 60 పైసలు మేర బలపడి 86.85 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. జొమాటో, టాటా స్టీల్, టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.9 లక్షల కోట్లు ఆవిరై రూ.408 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2932 డాలర్ల వద్ద కొనసాగుతోంది. స్టీల్, అల్యూమినియంపై టారిఫ్ విధించడంతో పాటు రానున్న రెండ్రోజుల్లో తమపై సుంకాలు వేస్తున్న వారిపై ప్రతీకార సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు వాణిజ్య భయాలను పెంచుతున్నాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 10న కూడా రూ.2,463 వేల కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. దేశీయంగా రూపాయి మరింత బలహీన పడుతుండడం కూడా విదేశీ మదుపర్ల అమ్మకాలకు ప్రధాన కారణంగా నిలుస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. క్యూ3 ఫలితాలు సైతం మెప్పించకపోవడం ఇంకో కారణమని విశ్లేషిస్తున్నారు.



## ఆఫీసుల్లో ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెంచాలి

**అమరావతి, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీసులో ఫైళ్లు క్లియరెన్సులో వేగం పెరగాలని, ఫైలు ఎక్కడికక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయనేదానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని వాటిని తొలగించి ఫైళ్లు త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. ఫైళ్లలో ఆర్థిక, ఆర్థికేతర అనే రెండు రకాల ఫైళ్లుంటాయని, ఆర్థికేతర ఫైళ్ల పరిష్కారంలో ఫైళ్లు ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ఆర్థిక పరమైన ఫైళ్లు అయితే ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను సమీక్షించుకుని ఫైళ్లను త్వరితగతిన సమీక్షించాలన్నారు. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు తమ వద్ద ఫైళ్లను ఆరు నెలలు, ఏడాది వరకు ఉంచుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో సగటున మూడు రోజుల్లోనే ఫైళ్లు క్లియరెన్సు అవుతున్నాయని, మరికొన్ని శాఖల్లో ఫైళ్లు ఆలస్య అవుతున్నాయని ఆర్టీజీఎస్ సీఈవో దినేష్ కుమార్ వివరణ ఇచ్చారు. కాగా గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు. యాక్ట్ 1/70 మార్చే ఆలోచన ప్రభుత్వానికి లేదని, 1/70 యాక్ట్‌ను పరిరక్షిస్తామని, ఆదివాసి చట్టాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిరిజనులు ఆందోళన చెందవద్దని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు విషప్రచారం చేస్తూ.. అసత్యాలు చెప్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. గిరిజనులకు మెరుగైన సంక్షేమం అందిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. 5 ఏళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో జగన్ గిరిజనుల జీవితాలతో ఆడుకున్నారని, అటవీ ప్రాంతాలను గంజాయికి అడ్డాగా మార్చిన వైఎస్సార్‌సీపీ నేతలు గిరిజనుల ఉపాధికి గండి కొట్టారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చటంతో పాటు గిరిజనులకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకుంటోందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

## మాఘపౌర్ణమితో కుంభమేళాలో ట్రాఫిక్ ఆంక్షలు

**ప్రయాగరాజ్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** మాఘ పూర్ణిమతో పాటు కొన్ని రోజుల్లో కుంభమేళా పూర్తికానున్న నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్‌కు భారీగా భక్తులు తరలిరానున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. సంగం ఘాట్ వద్ద చోటుచేసుకున్న ఆ దుర్ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దానిని దృష్టిలో ఉంచుకొని మాఘ పూర్ణిమ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా యూపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం ఒకరోజు ముందు నుంచే మంగళవారమే ఆంక్షలు విధించారు. ఇప్పటికే గత వారాంతం ఎఫెక్ట్‌తో 350 కి.మీ. దూరం వరకు వాహనాలు నిలిచిన సంగతి తెలిసిందే. వీటన్నింటిని దృష్టిలోపెట్టుకొని అధికారులు కొత్త ఆంక్షలను అమల్లోకి తీసుకువచ్చారు. మంగళవారం ఉదయం 4 గంటల నుంచి కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా మార్పు చేశారు. సాయంత్రం 5 గంటల నుంచి ప్రయాగ్‌రాజ్ మొత్తాన్ని నో వెహికల్ జోన్‌గా మారుస్తామని వెల్లడించారు. శని, ఆదివారాల్లో లక్షల మంది కుంభమేళా యాత్రికులు ఏకంగా 24 గంటలకు పైగా రహదారి పైనే వాహనంలో ఉండిపోవాల్సి వచ్చింది. జబల్‌పూర్-ప్రయాగ్‌రాజ్ మార్గంలోని జాతీయరహదారిపై సుమారు 350 కి.మీ. పొడవున వాహనాలు నిలిచిపోయాయి. ఈ ఘటన ప్రపంచంలోనే అతి పొడవైన ట్రాఫిక్ జామ్‌గా చరిత్ర పుటలకు ఎక్కింది. మరో 48 గంటల పాటు ఎవరూ ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లొద్దని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటించారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ట్రాఫిక్ పరిస్థితులను గూగుల్‌లో చూసుకుంటూ ముందుకుసాగాలన్నారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్, సివనీ, కట్నీ, మైహర్, సాత్నా, రివా జిల్లాల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు అవుతున్నాయి. 50 కి.మీ. మేర దూరం వెళ్లడానికే 10 నుంచి 12 గంటల సమయం పడుతుందని ప్రయాణికులు వాపోతున్నారు.

ఇక, ట్రాఫిక్ ఏర్పాట్ల గురించి సోమవారం రాత్రి ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో పోలీసులు, అధికారులు సమావేశమయ్యారు. 'రోడ్లపై వాహనాలు భారీగా చేరకుండా చూడాలి. రద్దీ లేకుండా చూసుకోవాలి. పార్కింగ్ ప్రాంతాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి' అని సీఎం ఆదేశాలు ఇచ్చారు.

## వేసవికి ముందే భానుడి భగభగలు

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** వేసవి ప్రారంభానికి ముందే సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఉదయం 8 గంటల నుంచే భానుడు దంచి భగభగమంటున్నాడు. మధ్యాహ్నం సమయాల్లో అయితే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చాలా ప్రాంతాల్లో 35 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కాగా, రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటుగా.. తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే మూడు నుండి 5 రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్పారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల సెల్సియస్‌కు, ఇతర జిల్లాల్లో 40 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో తీవ్రమైన వేడి ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేయటం ఖాయమని అంటున్నారు. తెలంగాణ వ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-4 డిగ్రీల సెల్సియస్ మేర ఎక్కువగా నమోదవుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ -హైదరాబాద్) అంచనా వేసింది. సోమవారం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 34 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యాయని చెప్పింది. ఇంకా ఈ ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 38 డిగ్రీల నుండి 40 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని.. హైదరాబాద్ నగరంలో 36 డిగ్రీల సెల్సియస్ నుండి 38 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు రికార్డవుతాయని అంటున్నారు. ఫిబ్రవరి 19 లేదా 20 వరకు కనీసం 5 రోజుల పాటు గరిష్ఠ ఉష్టోగ్రతలు ఉంటాయన్నారు. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని వెల్లడించారు. కాగా, ఫిబ్రవరిలోనే ఎండల తీవ్రత ఇలా ఉంటే ఇక రాబోయే రోజుల్లో పరిస్థితి దారుణంగా ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఓటమి కారణంగా పోటీ చేయడం లేదు



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమితో బీఆర్‌ఎస్ నేతలం నిరాశ, నిస్పృహలో ఉన్నామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కీలక కామెంట్స్ చేశారు. ఉన్న మాటే చెబుతున్నానుని.. దీనిలో దాపరికం ఏమీ లేదని చెప్పారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం లేదని చెప్పారు. ఓటరు నమోదు కార్యక్రమంలో తాము పాల్గొనలేదన్నారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో తప్పిదాలున్నాయన్నారు. గతంలో కూడా బీఆర్‌ఎస్ పోటీ చేయని సందర్భాలు ఉన్నాయని అన్నారు. మోదీ సర్కార్ వెంటనే దేశంలో జనాభా లెక్కింపు జరపాలని డిమాండ్ చేశారు. కులగణన నుంచి తప్పించుకోవటానికే మోదీ.. జనగణన చేయటంలేదని విమర్శించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు నుంచి తప్పించుకోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. డీ లిమిటేషన్ జరిగితే తెలంగాణలో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని చెప్పారు. 2026లో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని విభజన చట్టంలో ఉందని చెప్పుకొచ్చారు. 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు కోవిడ్ ప్రభావం వల్ల వాయిదా పడ్డాయన్నారు. గుడ్డి ఎద్దు చేనులో పడినట్లు.. మోదీ పాలన చేస్తున్నారని ఆక్షేపించారు. 2011లో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తుచేశారు. పేదలకు రేషన్ ఇవ్వటం ఇష్టంలేకనే జనాభా లెక్కలకు వెనకడుగు వేస్తున్నారని తెలిపారు. జనాభా లెక్కింపు జరిపితే కొత్తగా 10కోట్ల మందికి కొత్త రేషన్ కార్డులు వస్తాయని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

# ఎపి ప్రయోజనాలు తాకట్టు పెడుతున్న టిడిపి

- పోలవరం, విశాఖ స్టీల్ తదితర అంశాలపై స్పష్టత ఏదీ
- కలసి ఎపి కోసం పోరాడకుండా మోకాడ్డం ఏమిటి
- పార్మలెటులో కేంద్రాన్ని నిలదీయకుండా చేస్తున్నారు
- తమిళనాడు, కర్నాటక తరహాలో కలిసి పోరాడుదాం
- టిడిపి తీరుపై మండిపడ్డ వైకాపా ఎంపిలు

**న్యూఢిల్లీ:** పోలవరం ఏపీకి జీవనాడి అని,పోలవరం ఎత్తు తగ్గించడం వల్ల స్టోరేజ్ కెపాసిటీ తగ్గిపోతుంని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఎంపీలు మిథున్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డి, పిల్లి సుభాష్‌చంద్రబోస్, గురుమూర్తి, గొల్ల బాబూరావు, మేడ రఘునాథ్‌రెడ్డితో కలిసి వైవీ సుబ్బారెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడారు. '150 టీఎంసీల సామర్థ్యం 115 టీఎంసీలకు పడిపోతుంది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంపైన దృష్టికి తీసుకెళ్లి పోరాటం చేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదు. ఉద్యోగస్తులందరికీ వెంటనే జీతాలు చెల్లించాలి. స్టీల్ ప్లాంట్‌కు ఎ÷-లాంటుకు అవసరమైన గనులు కేటాయించాలి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలపై టీడీపీ ఎంపీలు మాట్లాడాలి. వ్యక్తిగతంగా మా పైన, మా పార్టీ అధ్యక్షుడిపైన మాట్లాడడం మానుకోవాలని సూచించారు. మిర్చి రైతులకు మద్దతు ధర లేకుండా పోయింది. మిర్చి రైతులు నానా కష్టాలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడం లేదు. వైఎస్ జగన్ హయాంలో మేము మార్కెట్ జోక్యం ద్వారా రైతులను ఆదుకున్నాం అని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. పోలవరం ఎత్తు తగ్గిస్తే బనకచర్లకు నీళ్లు సాధ్యం కాదని మిథున్‌రెడ్డి అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ. 60 వేల కోట్ల ఖర్చు అవుతుందని, కానీ కేవలం రూ. 30,000 కోట్లతో ముగించాలని చూస్తున్నారని ఆరోపించారు. ఏపీ విభజన చట్టం ప్రకారం పోలవరం 45 మీటర్ల ఎత్తు ఉండాలన్నారు. రాష్ట్రం నష్టపోతుంటే, టీడీపీ ఎంపీలు చూస్తూ కూర్చుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో మెడికల్ సీట్లను సరెండర్ చేసేలా చంద్రబాబు ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. వ్యక్తిగత ఆరోపణలకు పార్లమెంటును వేదికగా మార్చుకోవద్దని హితవు పలికారు. మద్యం విషయంలో తనపై సీఎం రమేష్ చేసిన ఆరోపణల్లో నిజం లేదని వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి మంగళవారం లోక్‌సభలో అన్నారు. సీఎం రమేష్‌కు కాంట్రాక్టులు కావాలంటే చంద్రబాబు దగ్గరికి వెళ్లి మాట్లాడుకోవాలని చురకంటించారు. మార్గదర్శి కుంభకోణాన్ని బయటపెట్టినందుకే తమపై సీఎం రమేష్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మార్గదర్శి కుంభకోణం అతిపెద్ద స్కామ్ అని, ఈ స్కామ్‌పై విచారణ జరగాల్సిందేనని మిథున్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఏపీపై కేంద్రం చిన్నచూపు చూస్తోందని మరో పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. బీహార్‌కు ఇచ్చిన ప్రాధాన్యత ఏపీక ఇవ్వడం లేదని, టీడీపీ ఎంపీలు రాజకీయ ద్వేషంతో చేసే వ్యక్తిగత విమర్శల వల్ల ఉపయోగం లేదని గుర్తించాలన్నారు. పార్లమెంటును రాష్ట్ర ప్రయోజనాల కాపాడేందుకు సద్వినియోగం చేసుకోవాలని, కానీ టీడీపీ ఎంపీలు పార్లమెంటును దుర్వినియోగం చేస్తున్నారరని అన్నారు. మేము మాట్లాడుతుంటే అడ్డుకోవడం మంచి సంప్రదాయం కాదు పోలవరం ఎత్తు తగ్గింపు రైల్వే జోను ఇతర అంశాలపై ఐక్యంగా పోరాడుదాం అన్నారు. ఏపీలో వ్యవసాయం సంక్షోభంలో పడింది. రైతులను ఆదుకోవాలని మేము అడుగుతుంటే టీడీపీ వారు సభలో అడ్డుకుంటున్నారు. రైతులను గతంలో వైఎస్ జగన్ ప్రభుత్వం ఆదుకుంది. ఏపీకి ప్రత్యేక హోదాపై చంద్రబాబు రాజీ పడ్డారని వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. విభజన సమయంలో ఏపీకి ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయించడం చంద్రబాబు రాజీ పడ్డారని ఆరోపించారు. 25 వేలకోట్ల అప్పు కోసం ప్రత్యేక హోదాను వదిలేశారని అన్నారు. పోలవరం ఎత్తును కుదిస్తే రాష్ట్ర ప్రభుత్వం దానికి అంగీకరించింది. రూ. 57 వేలకోట్లకు గాను 30 వేలకోట్ల రూపాయలకు పోలవరాన్ని పరిమితం చేశారు. 27 వేల కోట్ల గ్రాంట్ వదిలేశారు ఫలితంగా అమరావతికి 15000 కోట్ల అప్పు సాధించారని అన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్ కోసం జిందాల్‌ను తీసుకొస్తే చంద్రబాబు తప్పుడు కేసులు పెట్టించారు. దాని ఫలితంగా ఆయన మహారాష్ట్రకు వెళ్లిపోయి మూడు వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారని అన్నారు. చంద్రబాబు చర్యల వల్ల యువత రైతులు నష్టపోయారు. 9 నెలల్లో లక్ష కోట్లకు పైగా అప్పులు చేశారు ఏ వ్యక్తిగత అవసరాల కోసం చంద్రబాబు రాజీపడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం శిఖండి రాజకీయాలను మానుకో వాలని గురుమూర్తి అన్నారు. తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో నాపై దాడికి పాల్పడ్డారు. ప్రజాస్వామ్యాన్ని నడిరోడ్డులో ఖూనీ చేశారూ ఒక్కరే సభ్యులు ఉన్న టీడీపీ అప్రజాస్వామికంగా వ్యవహరించింది . పార్లమెంట్‌లో రాష్ట్రం పరువు తీయొద్దు శిఖండి తరహా రాజకీయాలకు పాల్పడవద్దన్నారు. సంపద సృష్టిస్తానని హామీ ఇచ్చి అప్పులు చేస్తున్నారని గొల్లబాబూరావు అన్నారు. సూపర్ సిక్స్ పేరుతో జనం చెవులలో ఊదరగొట్టారు. ఒక్క హామీ కూడా అమలు చేయక ప్రజలను మోసం చేస్తున్నారు. చంద్రబాబు వల్ల మోసపోయామని జనం అంటున్నారు. వైఎస్ జగన్ మాటిస్తే వెనక్కి పోరు. రాష్ట్ర ప్రయోజనాలపై మేము టీడీపీతో కలిసి వస్తాం. తమిళనాడు కర్ణాటక ఎంపీల తరహాలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని అన్నారు. ఏపీకి న్యాయం జరగాలనే మా పోరాటం అని మేడ రఘునాథ్‌రెడ్డి అన్నారు. తిరుపతి ఐఐటీకి అదనపు నిధులు కావాలి. తిరుపతిని నూతన రైల్వే డివిజన్ చేయాలని సభలో కోరారు. పార్లమెంటులో ఏపీ పరువు తీయొద్దు. సాధ్యమైనంత ఎక్కువగా ఏపీకి నిధులు వెళ్లేలా మేమే చొరవ తీసుకుంటున్నాం. వ్యక్తిగత విమర్శలుమాని, రాష్ట్ర అభివృద్ధి కోసం టీడీపీ ఎంపీలు పనిచేయాల న్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఒత్తిడి దూరం

- తట్టేపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన
- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్
- సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని క్రికెట టోర్నమెంట్ నిర్వహణ
- క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడలను ఆడుకోవాలి
- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- గ్రామీణ ప్రాంత క్రీడాకారులు క్రీడల్లో రాణించాలి





**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** క్రీడలతో సోదర భావం పెంపొందడంతో పాటు శారీరక,మానసిక ఒత్తిడి దూరమవుతుందని,యువత క్రీడల పట్ల ఆసక్తి చూపి ప్రతిభ కనబరిచి క్రీడల్లో రాణించాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తట్టేపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక నాయకులు, యువకులు, క్రీడాకారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ మాట్లాడుతూ. .క్రీడలతో శారీరక దేహధారుడ్యం, సోదర భావం పెంపొందడంతో పాటు శారీరక,మానసిక ఒత్తిడి దూరమవుతుందని అన్నారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని,క్రీడాకారులు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, క్రీడా స్ఫూర్తితో, కులమతాలకతీతంగా, అన్నదమ్ములవలె కలిసిమెలిసి సోదర భావంతో క్రీడలను ఆడుకోవాలని దిశా నిర్దేశం చేశారు.ముఖ్యంగా నేటి సమాజంలోని యువత చెడు వ్యసనాలకు,మత్తు పానీయాలకు, స్మార్ట్ ఫోన్,ఇంటర్నెట్ మాయాజాలానికి అలవాటు పడకుండా క్రీడల్లో రాణిస్తూ, కష్టపడి చదువుకుంటూ ఉన్నతంగా జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంత క్రీడాకారులు టోర్నమెంట్ లలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లాస్థాయి ,రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి క్రీడల్లో స్థానం సంపాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ - బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సింహులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే.గోపాల్, మాజీ ఎంపిటిసిలు శంకర్, లక్ష్మణ్, తట్టెపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కే.నర్సింహులు,మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు మహేష్, బి.కిష్టప్ప విద్యాసాగర్, విష్ణు,ప్రేమ్, సురేష్, లొంక రాములు రాంరెడ్డి,సంజీవ్,దేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.





# త్రిపుర రాష్ట్ర గవర్నర్ ను కలిసిన సిరికొండ బిజెపి నాయకులు

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** త్రిపుర రాష్ట్ర గవర్నర్ ను కలిసిన సిరికొండ బిజెపి నాయకులు..శుక్రవారం త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డినీ జిల్లా బిజెపి అధ్యక్షుడు దినేష్ కులచారినీ మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండ బిజెపి నాయకులు రాజు,మధు,గంగాధర్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ధికంగా వెనుకబడ్డ విద్యార్థినికి అండగా నిలబడ్డ సింహ వాహిని ఫౌండేషన్



**పటాన్ చేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియొజిక`వర్గంలో ఉత్తీర్ణులైన విద్యార్థిని ఆర్ధిక ఇబ్బందుల వల్ల స్కూల్ ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉన్న విషయం,పట్టణంలోని యండీఆర్ ఫౌండేషన్ మధు ద్వారా తెలుసుకొని, విద్యార్థి తండ్రికి 12000/- రూపాయల నగదు సాయం అందజేసిన సింహవాహిని ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ రెడ్డి మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. కాగా,ఆర్థిక ఇబ్బందులలో ఉన్న యోగ్యత గల విద్యార్థులకు ఎల్లవేళలా అండగా నిలుస్తాం అంటూ ఫౌండేషన్ ప్రెసిడెంట్ వంశీ రెడ్డి తెలిపారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేసేవారికి హెచ్చరిక ఎస్ఐ ఎల్.రామ్



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సిరికొండ మండల కేంద్రంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న పారుపల్లి వరుణ్, మొట్టల సతీష్, వీరిరువురు అక్రమంగా ఇసుక రవాణా చేయకూడదని హెచ్చరించి వారిని సిరికొండ తహసిల్దార్ ఆర్ రవీందర్ రావు ముందు బైండోవర్ చేశామని ఎస్ఐ తెలిపారు. సిరికొండ మండలంలో ప్రభుత్వం అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠినమైన చర్యలు తప్పవని సిరికొండ ఎస్ఐ ఎల్.రామ్ హెచ్చరించారు.

# మద్యం తాగి వాహనం నడిపే కఠిన చర్యలు



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మద్యం తాగి వాహనం నడిపే ప్రజలారా జాగ్రత్త అని ఎస్ఐ ఎల్ రామ్ అన్నారు. సిరికొండ మండల కేంద్రానికి చెందిన ప్రశాంత్ మరియు శేఖర్ గౌడ్ మద్యం తాగి వాహనం నడిపినందుకు మంగళవారం ఆర్మూర్ కోర్టు మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్ష విధించారని సిరికొండ ఎస్ఐ ఎల్.రామ్ తెలిపారు. మండల ప్రజలు మద్యం తాగి వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు తీసుకోబడతాయని సిరికొండ ఎస్ఐ ఎల్.రామ్ హెచ్చరించారు.

# బ్లడ్ గ్రూప్ మరియు హిమోగ్లోబిన్ పరిమాణాల నిర్ధారణ శిబిరం

**జడ్చర్ల,స్నేహిత ఎక్స్ ప్రెస్:** డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్చర్ల,సూక్ష్మజీవ శాస్త్ర విభాగం మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో సంయుక్తంగా బ్లడ్ గ్రూప్ మరియు హిమోగ్లోబిన్ పరిమాణాల నిర్ధారణ శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా"డి.నర్మద ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సూక్ష్మజీవ శాస్త్ర విభాగ విద్యార్థులు కళాశాలలోని విద్యార్థులకు మరియు అధ్యాపకులకు బ్లడ్ గ్రూప్ మరియు హీమోగ్లోబిన్ పరిమాణాల నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు.ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులు తమ యొక్క బ్లడ్ గ్రూప్ ని తెలుసుకోవడం, హీమోగ్లోబిన్ శాతం తెలుసుకోవడం వల్ల రక్తహీనత సమస్యలు ఉంటే దానికి కావలసిన జాగ్రత్తలు తీసుకోవడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని సూక్ష్మజీవ శాస్త్ర విభాగాధిపతి డా.ఏ.మాధురి తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా 150 మంది విద్యార్థులు,అధ్యాపకులు లబ్ధిపొందారు.పరీక్షలు నిర్వహించిన వారిలో సుమారుగా 30% మంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. కార్యక్రమం అనంతరం రక్తహీనతను తగ్గించుకోవడానికి కావలసిన పోషకాహార నియమాలను సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. బి.సదాశివయ్య,ఎల్.ప్రవీణ్ కుమార్,మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.





# యాదాగిరి సంతాప సభ పోస్టర్ ఆవిష్కరణ

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సిరికొండ మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 17న నిజామాబాదులో జరిగే కర్నాటి యాదగిరి సంతాప సభ పోస్టర్ను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా పిఐఎంఎల్ మాస్లైట్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్.రమేష్ మాట్లాడుతూ..కామ్రేడ్ యాదగిరి జిల్లాల్లో విప్లవోద్యమ నిర్మాణంకు పునాదులు వేసిన మూల స్తంభం లాంటి వారు అన్నారు.అనేకమంది కార్యకర్తలను తీర్చిదిద్ది అందరికీ ఆదర్శంగా నిలిచాడు అని అన్నారు.కుల వివక్షతకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిస్టు ఉద్యమ ఉద్యమ నిర్మాణానికి పూజ చేశాడని అన్నారు.సిరికొండ మోర్తాడ్ మండలాలతో పాటు భీంగల్ పాదతాలు కలలో పెత్తందారుల దోపిడీకి వ్యతిరేకంగా బలమైన విప్లవ పోరాటాలు నిర్మించిన కమ్యూనిస్టు యోధుడని అన్నారు. నేటి యువతకు కామ్రేడ్ యాదగిరి అన్న ఆదర్శంగా నిలిచారని ఆయన పోరాట వారసత్వాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మార్చి లైన్ డివిజన్ నాయకులు ఆర్.దామోదర్,మండల నాయకులు ఈ.రమేష్, కిషోర్,ఎస్.సునీల్,ఎండి.ఖదీర్,బి.నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కోటగిరి మండలంలోని రాంపూర్ గ్రామంలో మంగళవారం లబ్ధిదారులకు ఏఐయు డబ్ల్యుసి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొడాలి సురేష్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలబడుతుందని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతితోపాటు పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఒక్కొక్కటిగా అమలవుతున్నాయ న్నారు.ఈ చెక్కుల పంపిణీలో కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు దుభాసి కృష్ణ,గోపు సంజు,కాశిరం తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

- నేడు ఇందూరు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు
- ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహణ
- ఇందూర్ లో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఎల్ఎన్ఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు లొంక నర్సింహులు



**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నేడు (బుధవారం) పెద్దేముల్ మండల పరిధిలోని ఇందూరు గ్రామంలోగల పీర్ల కట్ట చౌడి దగ్గర ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఎల్ఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎల్ఎన్ఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ- బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సింహులు తెలిపారు.కంటి చూపుతో బాధపడుతున్న వారు, కంటి సమస్యలు ఉన్నవారు, కంటి జబ్బులు ఉన్నారు ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకుని మెరుగైన కంటి వైద్య సేవలను అందుకోవాలని సూచించారు.కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ,ప్రస్తుతం వాడుతున్న వివిధ రకాల మందులు, కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ ను తీసుకురావాలని కోరారు.ఇందూర్ గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి ఉచిత కంటి వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కంటి వైద్య శిబిరాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని లొంక నర్సింహులు కోరారు.

# యాద్గార్ పూర్‌లో ఉచిత గర్భకోశ చికిత్సా శిబిరం



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కోటగిరి మండలం యాద్గర్ పూర్ గ్రామంలో పశు సందర్ధక శాఖ ఆద్వర్యంలో మంగళవారము ఉచిత గర్భకోశ చికిత్సా శిబిరాన్ని వెటర్నరీ డాక్టర్.సురేష్ ఏర్పాటు చేశారు.ఈ శిబిరాన్ని మండల కిసాన్ ఖేత్ అధ్యక్షుడు బోధన్ ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ..ఈ శిబిరంలో 22 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స ,05 పశువులకు సాధారణ చికిత్స, 20 పశువులకు నట్టల నివారణ మందులు అందజేసినట్లు తెలిపారు. శిభిరంలో 47 పశువులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి పశు ఘనాభివృద్ధి సంస్థ,పశుసంవర్ధక శాఖ తరఫున ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ శిభిరంలో జీపీ సెక్రెటరీ సునంద వైద్య సహాయకులు సుధీర్ గౌడ్,గోపాలమిత్ర సూపర్వైజర్ తిరుపతి,గోపాల మిత్రులు తుకారాం, నాగేష్,రియాజ్,రాజేష్, గ్రామ రైతులు కృష్ణ,నవీన్, ఆరిఫ్,సాదక్,చాంద్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యశోధక్ విద్యార్థి జాతీయ స్టాప్ బాల్ పోటీలకు ఎంపిక

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సత్యశోధన విద్యార్థి జాతీయ స్టాప్ బాల్ పోటీలకు ఎంపిక. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (యస్.జి.యఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 13 నుండి 16 వరకు మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజినగర్ క్రీడా మైదానంలో జరగనున్న జాతీయస్థాయి సబ్ జూనియర్ (అండర్ 14) సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థి పి.వర్షిత్ ఎంపికయ్యారు.గత నెల 29 నుండి 31 వరకు మెదక్ జిల్లా తుప్రాన్ కేంద్రంలో ఓలంపియాడ్ స్కూల్ క్రీడా మైదానంలో నిర్వహించిన రాష్ట్రస్తాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జట్టు విజయానికి కృషి చేసిన పి.వర్షిత్,జాతీయస్థాయికి ఎంపిక కావడం జరిగింది.జాతీయస్థాయికి ఎంపికైనా పి.వర్షిత్ ను మంగళవారం పాఠశాలలో కరస్పాండెంట్ ఆర్.నర్సయ్య అభినందించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ.. క్రీడలలో నిరంతర సాధన మంచి నైపుణ్యాలను మెరుగు పరుస్తుందని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పైన ఆసక్తిని పెంచుకోవాలని,క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి మరియు వ్యాయమ ఉపాధ్యాయులు అనిల్,మరియు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



స్నేహిత ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రిక
Follow: expresstelugudaily
బుధవారం । హైదరాబాద్
12.02.2025
epaper.expresstelugudaily.com

# అందాల రాశి..! పూసలమ్మే మోనాలిసా..!

ఓ అందమా..!నువ్వెక్కడ...?
గలగలపారే గంగానదిలోనా..?
లేదు...లేదు...!
ఏడు రంగుల ఇంద్రధనుస్సులోనా..?
లేదు...లేదు...!
పురివిప్పిన నెమలి పింఛంలోనా..?
లేదు...లేదు...!
నెలవంక వెన్నెల వెలుగుల్లోనా..?
లేదు...లేదు...!

త్రివేణి సంగమంలోనా..?
లేదు...లేదు..!
వేదమంత్రాల ఘోషలోనా..?
లేదు...లేదు..!
నగ్ననాగసాధువుల తపస్సులోనా..?
లేదు...లేదు..!
పవిత్ర పుణ్య స్నాన ఘట్టాలలోనా..?
లేదు...లేదు..!



కుంభమేళాలో
కుర్రకారును వెర్రెక్కించే...
మాయచేసే మత్తెక్కించే...
పూసలమ్మేజి
బాపు బొమ్మ...
రవి వర్మ చిత్రం...
అందాలరాశి...
అజంతా శిల్పం...
అతిలోక సుందరి...
మోనాలిసా తేనెకళ్ళలో...నేనక్కడ..!
గాలికి ఊగే మిలమిల మెరిసే
ఆమె నల్లని కురులలో...నేనక్కడ...!

ఒయ్యారా లొలికే ఒంపు సొంపుల
ఆమె హంస నడకలో...నేనక్కడ...!
అందరి వంక అమాయకంగా చూసే
ఆమె జింక చూపుల్లో...నేనక్కడ..!
గలగలమని మనసారా నవ్వే ఆమె
ముసిముసి నవ్వుల నదిలో...నేనక్కడ..!



పోలయ్య కవి కూకట్లపల్లి

రచన
"కవి రత్న"
"సహస్ర కవి భూషణ్"
**పోలయ్య కూకట్లపల్లి**
అత్తాపూర్ హైదరాబాద్...
901107845020

# ఎమ్మెల్యే ఆదేశాలతో పాత దవాఖాన భవనం నేలమట్టం

- ఎమ్మెల్యే ఆదేశాలతో పాత పీహెచ్సీ భవనం కూల్చివేత
- పాత భవనం కూల్చివేతతో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దారికి లైన్ క్లియర్
- ఆగమేఘాల మీద పాత దవాఖాన భవనాన్ని కూల్చివేసిన సదర్ కాంట్రాక్టర్
- శిథిలావస్థకు చేరిన భవనాన్ని కూల్చివేయడానికి ఆదేశాలు జారీ చేయడంతో హర్షం వ్యక్తం చేసిన పెద్దేముల్ మండల ప్రజలు







**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాలతో పెద్దేముల్ మండల కేంద్రంలోని పాత పీహెచ్సి (పాత దవాఖాన)భవనాన్ని సదరు కాంట్రాక్టర్ మంగళవారం కూల్చి వేశారు.ఈ నెల 10వ తేదీన మండల కేంద్రంలోని నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో విరించి హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన నూతన అంబులెన్స్ సర్వీస్ ను ప్రారంభించడానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా వచ్చారు.అదే రోజు స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు,డిఐఓ డాక్టర్ బుచ్చిబాబు,ఇతర వైద్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉన్న పాత పిహెచ్సి (పాత దవాఖాన)భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి కూలిపోవడానికి సిద్ధంగా ఉందని దానిని వెంటనే కూల్చివేయడానికి ఆదేశాలను జారీ చేయాలని ఎమ్మెల్యేను కోరారు.అందుకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సదరు కాంట్రాక్టర్ ని పిలిపించి వెంటనే పాత దవాఖాన భవనాన్ని కూల్చివేయాలని ఆదేశించారు.ఈ మేరకు మంగళవారం సదరు కాంట్రాక్టర్ ఆగమేఘాలమీద జెసిబి యంత్రాలను ఏర్పాటు చేయించి పాత దవాఖాన భవనాన్ని కూల్చివేసి నేలమట్టం చేశారు.పాత దవాఖాన భవనం కూల్చివేతతో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారికి పూర్తిస్థాయిలో లైన్ క్లియర్ అయింది.నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పూర్తిగా అడ్డుగా ఉన్న పాత దవాఖానా భవనం కూల్చివేయడంతో తాండూరు- సంగారెడ్డి ప్రధాన రహదారి నుండి చూస్తే నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్లియర్ గా ప్రజలకు కనపడే విధంగా వెసులుబాటు కలిగింది.ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన పాత దవాఖానా భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి అత్యంత ప్రమాదకరంగా మారడంతో వెంటనే భవనాన్ని కూల్చేయాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశించడంతో సదర్ కాంట్రాక్టర్ భవనాన్ని కూల్చివేశారు.పాత భవనం కూల్చివేతకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే నిర్ణయాన్ని స్వాగతిస్తూ పెద్దేముల్ మండల ప్రజలతో పాటు ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఏది ఏమైనా పాత పిహెచ్సి భవనం కూల్చివేతతో నూతన భవనం దారికి వెసులుబాటు కలిగి నూతన భవనం దారికి మోక్షం లభించినట్లు అయింది.

## దళితుడిని పూజారీ చేశాడనే అక్కసుతోనే
# రంగరాజన్ పై మతోన్మాద మూక దాడి

- చిలుకూరి ప్రధాన అర్చకుడిపై మతోన్మాదుల దాడిని ఖండించండి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్



**సంగారెడ్డి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** చిలుకూరి బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ గారు ఓ దళితుడిని పూజారిని చేసి తన భుజాలపై ఎత్తుకొని కుల వివక్ష ఉండకూడదని చాటి చెప్పినందుకు ఆయనపై మతోన్మాదులు మూకదాడికి పాల్పడ్డారని, కుల వ్యవస్థను రక్షించడానికి రామరాజ్య స్థాపన అనే మతోన్మాద సంస్థను స్థాపించిన వీర రాఘవరెడ్డి అనే మతోన్మాది చిలుకూరు టెంపుల్ ప్రధానార్చకుడు రంగరాజన్ పై ఇంటి పై దౌర్జన్యం చేయడమే కాకుండా పరుష పదజాలంతో దూషిస్తూ భౌతిక దాడి చేయడాన్ని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) తీవ్రంగా ఖండిస్తున్నదని, ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు.ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వీర రాఘవరెడ్డి అనే మతోన్మాది రామరాజ్యం ముసుగులో శుక్రవారం రంగరాజన్,ఇంటిపై మూక దాడికి పాల్పడ్డాడని ఈ ఘటనను ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలన్నారు.రంగరాజన్ గతంలో ఓ దళితుడిని ఎత్తుకొని ఆధ్యాత్మిక గురువుగా తీర్చిదిద్ది అదే దేవాలయంలో అర్చకుడిగా నియమించాడని గుర్తు చేశారు కుల అసమానతలు ఉండకూడదని ఆయన ఆకాంక్షించారని చెప్పారు. దళితుడిని దేవాలయాలుకి రప్పించడమే కాకుండా ఎత్తుకొని తిరిగి అర్చకుడిగా మారుస్తావా అంటూ గతంలోనే వారు ఆగ్రహానికి గురయ్యారని ప్రస్తుతం రామరాజ్య స్థాపనలో దేశం కోసం ధర్మం కోసం అని చెబుతూ దాడికి పాల్పడ్డారని చెప్పారు. వీర రాఘవరెడ్డి పకడ్బందీగా రంగరాజన్ పై మూక దాడికి పాల్పడ్డారని చెప్పారు సుమారు 30 మంది యువకులను చేరదీసి నెలకు పారితోషకం కొంత ఇస్తూ ఒక ముఠాను పెంచి పోషిస్తున్నాడని ఆ ముఠా నిరంతరం భౌతిక దాడులకు పాల్పడుతుందని చెప్పారు. రంగరాజన్ కుటుంబం పై దాడి చేస్తున్నప్పుడు తన కుమారుడు అడ్డురావడంతో తనపై కూడా దాడి పాల్పడ్డారని చెప్పారు. రంగరాజన్ పై దాడికి పాల్పడ్డ ఏ ఒక్కరిని విడిచి పెట్టకుండా అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు.ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించి దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రతి పేదవాని సొంతింటి కల నెరవేరుస్తాం

- 4.30 కోట్ల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు
- ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తాం
- సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి చేరేలా కృషి
- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి
- సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికారాబాద్ నియోజక వర్గంలో ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేరుస్తామని శాసనసభ సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ అన్నారు.మంగళవారం కోట్ పల్లి మండలంలో 4 కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సభాపతి ప్రారంభోత్సవాలు గావించారు. ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో జిన్నారంలో 25 లక్షలు, కంకణాలపల్లిలో 35 లక్షలు,మల్ శెట్టిపల్లి తండాలో 50 లక్షల సీసీ రోడ్డు,23 లక్షల 44 వేల వ్యయంతో మండల ప్రాథమిక పాఠశాల భవనం నిర్మాణ, మన ఊరు మన బడి కింద మౌలిక వసతులు కల్పించి చేపట్టిన పనులకు సభాపతి ప్రారంభోత్సవం గావించారు. అదేవిధంగా రాంపూర్ లో 35 లక్షలు,కొత్తపల్లిలో 35 లక్షలు, ఎన్నారంలో 40 లక్షలు, ఎన్కేపల్లిలో 25 లక్షలు, కరీంపూర్ లో 20 లక్షలు,బార్వాద్ లో 50 లక్షలు,మద్గుల్ తాండాలో 15 లక్షలు, మోతుకు పల్లిలో 40 లక్షలు, నాగసాన్ పల్లి తండాలో 20 లక్షలు, బీరోల్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లను సభాపతి ప్రారంభించారు.సభాపతి పర్యటనలో భాగంగా కోట్ పల్లి తహసిల్దార్ కార్యాలయంలో 16 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా సభాపతి మాట్లా డుతూ. .అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల మేరకు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడం జరుగు తుందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని ఆయన సూచించారు .ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి, సిపిఓ అశోక్,తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో డానియల్, పంచాయతీ రాజ్ ఇఇ సత్యనారాయణ రెడ్డి,డిఈ జితేందర్, తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.







## రాష్ట్ర బీసీ అధ్యాపకుల సంఘం నూతన
# సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా జహిరాబాద్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ బిసి అధ్యాపకుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను ప్రభుత్వ జూనియర్ కళాశాల జహిరాబాద్ ప్రిన్సిపాల్ వెంకటేశం, చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ అసోసియేషన్ నాయకులు వెంకటేశ్వర్లు,తెలంగాణ బీసీ అధ్యాపకుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత,రాష్ట్ర కార్యదర్శి కిరణ్ కుమార్, డివిజన్ బీసీ ఇంచార్జి మోహన్ ,రాష్ట్ర మైనారిటీ నాయకులు ముబీన్,డివిజన్ ఇంచార్జి కిరణ్,ఇతర లెక్చరర్స్,డివిజన్ బీసీ సంఘం మహిళా ఇన్చార్జి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరయ్యేలా చర్యలు

- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇండ్ల మంజూరీకై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు.మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహానికి శాసనసభ సభాపతి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణం చేసుకునే దుకు పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. ముందుగా రాష్ట్రంలోని అతి నిరుపేదలైన ప్రజలకు మొదటి విడతగా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఇండ్ల నిర్మాణంలో ప్రాధాన్యత క్రమంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అవకాశాన్ని కల్పిం చడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయానికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందిస్తూ..ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచిం చారు.రెండో విడతలో బండలు కలిగి ఉన్న ఇండ్లను గుర్తించి అట్టివారికి కూడా ప్రభుత్వం సహా యం చేస్తుందని ఆయన తెలిపారు. ఇండ్ల కోసం ఎంపిక చేసే లబ్ధిదారుల విషయం లో ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన వారిని ఎంపిక చేసి లబ్ధి చేకూరే విధంగా అధికారులు ,నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సభాపతి సూచించారు.భూమి పూజ కార్యక్ర మంలో అదరపు కలెక్టర్ సుధీర్,ఆర్డిఓ వాసు చంద్ర, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణయ్య, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టిఏ సభ్యులు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులతో కలిసి డిన్నర్ చేసిన మంత్రి సీతక్క

- వన్ ఈవెనింగ్ ఆఫ్ టుగెదర్ అండ్ జాయ్ కాన్సెప్ట్ తో చిన్నారులకు ఆతిధ్యం



**హైదరాబాద్ జూబ్లీహిల్స్ ,స్నేహిత ఎక్స్ ప్రెస్::** సం పాదించిన సంపాదనలో కొంత సమాజ శ్రేయ స్సుకోసం వినియో గించాలని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. చిన్నప్పుడే పిల్లల్లో సేవ భావం పెంపొందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిలో ఉందన్నారు. చిన్ననాటి ఉంటే పిల్లల్లో పెద్దలపట్ల సమాజం పట్ల ఎలా నడుచుకోవాలి నేర్పించాలని హితవు పలికారు. హైదరాబాదు జూబ్లీహిల్స్ లోని గ్రిల్ రెస్టారెంట్ లో ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి ఆమె కాసేపు సరదాగా గడిపారు. వారి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో చిన్నారులతో పాటు మంత్రి పాలుపంచుకొని వారిలో ఆనందాన్ని నింపారు. సామాజిక బాధ్యతగా చిన్నారులకు మంచి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సంస్థ నిర్వాహకులు కాడ అఖిల్ ఆరిఫ్ అలీ అన్నారు. చిన్నారుల్లో ఆనందం నింపడమే వన్ ఈవెనింగ్ ఆఫ్ టుగెదర్ అండ్ జాయ్ కార్యక్రమం పేర్కొన్నారు. ఎన్జీవో చెందిన 70 మంది చిన్నారులకు ఆహార అందించడం ఆనందంగా ఉందన్నారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం

**రాయికల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో అనే కార్యక్రమాన్ని 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాయికల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు పిల్లలకు మానసిక ఆరోగ్యము, ప్రేరణ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఓ మమత మాట్లాడుతూ..ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉంటూ భారత దేశ ప్రగతికి రథచక్రాలుగా మారాలని వారి అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.అదేవిధంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి సురేష్ మాట్లాడుతూ..ప్రస్తుత తరుణంలో పిల్లలు అనేక రకాల ఆకర్షణలకి ముఖ్యంగా మొబైల్,ఫోన్,డ్రగ్స్, ప్రేమ అనే అంశాలకు ఆకర్షితులై బంగారు భవిష్యత్తుకు ఆటంకం కలిగించుకుంటున్నారని వీటి నుంచి బయటపడి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని ఎన్ని రకాల అవంతరాలు వచ్చినా, ఆకర్షణలకు లొంగకుండా, మానసిక ధైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. మహిళ సాధికారత గురించి స్వప్న మాట్లాడుతూ నేటి సమాజంలో ఇప్పటికి వయసు నిండకుండా వివాహాలు చేస్తున్నారని,బాల్య వివాహాల రూపంలో బాలికల యొక్క హక్కులకు భంగం కలుగుతుందని, 23 సంవత్సరాల వచ్చేంత వరకు వివాహం చేసుకోరాదని సూచించారు.తేజస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న సఖి కేంద్రం కౌన్సిలర్ గౌతమి మాట్లాడుతూ... పిల్లలు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని భవిష్యత్తులో ఆ లక్ష్యాన్ని చేరుకునే విధంగా ముందుకు వెళ్లాలని,సఖి అందించే సేవల గురించి వివరించారు.ఈ కార్యక్ర మంలో సూపర్వైజర్లు పద్మావతి,సువర్ణ,ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

